# దివ్యాంగులకు అవకాశం కల్పిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారు





# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 02 డిసెంబరు, 2025 | పేజీలు : 08


# పారదర్శకంగా పంచాయతీ ఎన్నికలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి**

గ్రామ పంచాయితీ నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.సోమవారం ఆయన భూపాలపల్లి మండల పరిధిలోని కమలాపూర్, ఆముదాలపల్లి, రాంపూర్, గొల్లబుద్ధారం, లంబాడి తండా బి, దూదేకు లపల్లిలలో నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ, రికార్డు నమోదు, సాంకేతిక సౌకర్యాలు, అభ్యర్థుల సౌకర్యాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ లో నామినేషన్ నమోదులు తేది, సమయం, క్రమ సంఖ్యను పరిశీలించారు. రెండో విడతకు మంగళవారం నామినేషన్ దాఖలు కోసం చివరి రోజుకావడంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రిటర్నింగ్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల వివరాలను తక్షణమే టి పోల్ లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతీ దశను బాధ్యతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ తరుణి ప్రసాద్, రిటర్నింగ్ అధికారులు సదానందం అనిల్ కుమార్, ఎంపిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# జీవాలే జీవనాధారం

## పాకాల సరస్సు పరిసరాల్లో సంచారం



**ప్రజాపక్షం/నెక్కొండ:**నూతన నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం పెద్దజటర్ గ్రామానికి చెందిన యాదవులు ప్రతి సంవత్సరం వేలాది గొర్రెలతో వరంగల్ జిల్లాకు వలస వస్తారు. పాకాల సరస్సు కింద ఉన్న పొలాల్లో కోతలు పూర్తగానే, అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు ఈ ప్రాంతాల్లోనే జీవాలను మేపుకుంటూ తమ జీవనాధారాన్ని సాగిస్తున్నారు. తర్వాత ఉమ్మడి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు జీవాలతో వెళుతుంటారు. ఇలా సంవత్సరం పొడవునా జీవాలతోనే మా జీవితాలు...మా పూర్వీకుల వృత్తి ఇదే అని బీరప్ప యాదవ్, శ్రీకాంత్ యాదవ్ చెబుతున్నారు. మూడు నుండి నాలుగు వేల వరకు గొర్రెలతో, ఇలా 10 నుండి 30 వేల వరకు జీవాలు గుంపులుగా తిరిగే వీరిలో చాలా మంది పదవ తరగతి వరకు చదివినా, తుదకు ఈ వృత్తికే చేరి కుటుంబాలను పోషిస్తున్నారు. రోజులు నడకల్లో గడిచిపోతాయి. ప్రభుత్వం కులవృత్తులను కాపాడే దిశగా ముందడుగు వేయాలని, కనీసం మేత కోసం కొన్ని భూములను కేటాయిస్తే సంవత్సరంలో ఆరునెలలైనా కుటుంబాలతో గడిపే అవకాశం ఏర్పడుతుందని వీరు ఆకాంక్షిస్తున్నారు. ఫ్యాక్టరీలకు వందల ఎకరాలు కేటాయించే ప్రభుత్వం మాలాంటి జీవాల ఆధారిత వృత్తి వారికి కొంత భూమి ఇస్తే చాలనే యాదవుల మనోవ్యథ వ్యక్తమవుతుంది.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన స్నేహ శబరీష్




# ప్రపంచ ఎయిడ్స్ డే




## మత్తు పానీయాలకు, డ్రగ్స్‌కు అలవాటు పడి తప్పుడు నిర్ణయాలతో ఎయిడ్స్ గురవుతున్నారు

**ప్రజాపక్షం/ వరంగల్ :** మత్తు పానీయాలకు డ్రగ్స్‌కు అలవాటు పడి క్షనికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్‌కు గురి అవుతున్నారని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా తరువాయి 2లో

# వడ్డేపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచుతా

### 1.65 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం 60 వ డివిజన్ వడ్డేపల్లిలోనో ముదిరాజ్ కాలనీ,ముస్లిం కాలనీలో, ఎస్బీహెచ్ బ్యాంక్ కాలనీలో సుమారు 1.65 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు,సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, పూర్తి అయినా సీసీ రోడ్లను ప్రారంభించారు.ఆయా కాలనీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే నాయిని స్థానిక ప్రజలను,కాలనీ పెద్దలను మమేకం చేస్తూ పర్యటన చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు.ఎక్కడ కూడా అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ముఖ్యమైన ఎజెండా గా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజల సహాయ సహకారాలు అవసరమని కొద్దిపాటి ఓర్పుకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని గుర్తు చేశారు.ఇప్పటికే 7080 శాతం మేర పనులు పూర్తయ్యాయని రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పదేళ్ల అధికారంలో ఉండి వడ్డేపల్లిలో కనీస అభివృద్ధి పనులు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే మాజీ ప్రతినిధులు కాలనీలను సైతం అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్,మాజీ కార్పొరేటర్ నాగరాజు,దివిజన్ అధ్యక్షులు పున్నం,నాయకులు సమ్మయ్య,సుధాకర్,రవీందర్,మేరీ,విజయ్,నవీన్, అధికారులు,కాలని పెద్దలు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ డే

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుండి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబా, సెకండ్ అడిషనల్ జడ్జి, జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ సాయి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావులు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వకాలంలో కుటుంబ వ్యవస్థ సమిష్టిగా ఉండడం వలన ఆ కుటుంబంలోని సభ్యులు ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునేవారని తెలిపారు. ఆధునిక కాలంలో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాలకు డ్రగ్స్‌కు అలవాటు పడి క్షనికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్‌కు గురి అవుతున్నారు. అందుకుగాను కుటుంబములోని పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని సమాజానికి హానిగలుగకుండా బాధ్యత వహించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించి వారిని సమాజంలో మంచి పౌరులుగా జీవించడానికి అందరూ సహకరించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కార్యక్రమానికి ముందు జిల్లాలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై తీసుకుంటున్న చర్యల గురించి అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి ముందుగా హెచ్ఐవి తో ప్రారంభమవుతుందని, ఇది సోకడానికి ప్రధాన కారణాలు సురక్షితము గాని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, సిరంజీవలు, రక్తము మార్పిడి ,హెచ్ఐవి కలిగిన తల్లి నుండి బిడ్డకు సోకే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని వివరించినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వివిధ ఎన్జీవో సంఘాలలోని సభ్యులకు, ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగస్తులకు ఎన్జీవో సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంజిఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరి చందర్ రెడ్డి, సికెఎం సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ దేవి, డాక్టర్ సూర్యప్రకాశ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయ కుమార్ , డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్, పల్లె దావకాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, డిపి ఎం సుధాకర్, పాల్గొన్నారు.

## కెటిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం




**ప్రజాపక్షం / జనగామ :**కేటీఆర్‌పై కడియం శ్రీహరి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్వి నాయకులు హెచ్చరించారు. సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వాన్న మెచ్చుకొని, బిఆర్ఎస్ టిక్కెట్టుతో గెలిచిన కడియం శ్రీహరి మతిభ్రమించి మాట్లాడుతన్నారని మండిపడ్డారు. పదవుల కోసం పాకులాడే కడియం శ్రీహరిని కేసీఆర్ ఎంతో గౌరవించాలరని, డిప్యూటి సిఎం చేశారన్నారు. కడియం శ్రీహరి గతంలో కేటీఆర్‌ను మెచ్చుకున్న వీడియోలు చేపించారు. స్టేషన్‌ఘనపూర్ ప్రజలు చెబుతున్న ప్రజలకు సమాదానం చెప్పలేని కడియం శ్రీహరి పెద్దవాళ్లను విమర్శిస్తే పేరు వస్తుందని కేటీఆర్ లాంటి మహానాయకులు విమర్శిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటైనా పరిష్కరించారా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి ఇచ్చిన హామీలేమైనా అమలు అయ్యాయని ఎద్దేవా చేశారు. కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి ఇప్పుడు ఆ పార్టీపైనే నింధలు వేయడానికి సిగ్గు ఉండాలన్నారు. కేటీఆర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తే ఇకపై ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ కోసం శ్రమించిన నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రావుల తరుమల్ రెడ్డి, కార్యదర్శి రాజేష్ నాయక్, మండల అధ్యక్షులు శశి, యాకన్న, తరుణ్, రంజిత్, ప్రదీఫ్, సాయి, ఉపేందర్, విద్యాసాగర్, శ్రవన్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న గంట రవికుమార్ ఫౌండేషన్ ఆదర్శం

### గంట రవికుమార్ సేవలు సామాజిక సేవలో ముందుండడం అభినందనీయం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గంట రవికుమార్ ఫౌండేషన్ పేరుతో గంట రవికుమార్ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు.సోమవారం జీఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల పేద, ఉత్తమ విద్యార్థులకు ఉచిత ట్యూషన్ తరగతులను శివనగర్‌లోని గోల్డెన్ ఓక్స్ స్కూల్‌లో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ పొన్నా దశరథం, సీనియర్ జర్నలిస్టు బుదారపు శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది నాయిని అనిల్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వైపు ప్రజా సేవ చేస్తూనే.. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గంట రవికుమార్‌కే సాధ్యమని కొనియాడారు. ఇటీవల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 528 మంది నిరుపేద విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజును చెల్లించడం గంట సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. అలాగే కరోనా సమయంలో ఎంతో మందికి ఆహారం, నిత్యావసర సరుకులు అందించారని గుర్తుచేశారు. వీటికితోడు ఏటా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితుల బాగోగులు తెలుసుకోవడమే కాకుండా వారికి ఆహార పొట్లాలు అందిస్తున్నారని కొనియాడారు. శివనగర్ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ కోటమ్మ, గజ్జెల లింగమూర్తి, గిరిప్రసాద్, రాంమూర్తి, వైట్ల గణేష్, గంట రవికుమార్ ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, సామల శ్రీనివాస్ వేణు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలువురు బిఆర్ఎస్ నేతలు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన పలువురు మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉమ మురళినాయక్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గోవిందపురం గ్రామానికి చెందిన మాజీ వార్డుసభ్యులు మేకల వెంకన్న టిఆర్ఎస్ పార్టీలో కొన్ని రోజులుగా కోనసాగుతూ కాంగ్రెస్ అధ్వర్యంలో జరిగే అభివృద్దిని చూసి మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఉమ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు ఈసందర్బంగా మురళినాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పూర్తిగా బలపడుతుందని స్థానిక సంస్తల ఎన్నికల్లో పూర్తి మెజారిరిటితో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటామని అన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమీలను చూసి స్వచ్ఛందంగా ఆపార్టీటికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియార్ నాయకలు మాధవపెద్ది రమేష్‌చందర్ రెడ్డి మాధవపెద్ది ప్రదీప్‌రెడ్డిమాజీ ఎంపిటిసి శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని, నిన్న ఆదివారం రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో పెట్టారా అని ఎంపీడీవో అనిల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ రోల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో అనిల్ కుమార్ లతో కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లకు విడివిడిగా ఫైళ్ళను పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెట్టిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ జాబితాను పెట్టారా లేదా అని ఎంపీడీవో పర్యవేక్షించాలన్నారు. హెల్ప్ డెస్కుల ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు కావాల్సిన సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్ , రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు రవికిరణ్ బిఆర్ఎస్‌లో చేరిక

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యలయంలో ఈ రోజు జరిగిన కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని గోవిందరావుపేట గ్రామ పంచాయతీ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పోరిక రవికిరణ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ చేరిక కార్యక్రమం మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఎన్నో సంవత్సరాలుగా మండల కేంద్రంలో వేలాది మంది విద్యార్థులకు విద్య బుద్ది అందించి అనేక మంది యువతీ యువకులను ఉన్నతస్థానాలకు చేర్చిన పోరిక రవికిరణ్ ఇప్పుడు ప్రజాసేవ కోసం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గ్రామ పంచాయతీ సేవకుడిగా ప్రజల ముందుకు రావడం విశేషం అని మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట గ్రామ పార్టీ మండల పార్టీ నేతలు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల లకవత్ నరసింహనాయక్ గ్రామ పాటి అకినేపల్లి రమేష్ మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటిసి ఆలూరి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ భూక్య దేవ నాయక్ మాజీ ఉప సర్పంచ్ హనుమంతురావు పాల్గొన్నారు.

## నివారణ లేని రోగం తెచ్చుకోవద్దు

### ఎయిడ్స్ వ్యాధి అవగాహన సదస్సులో గూడూరు బయాలజీ టీచర్ సునిత



**ప్రజాపక్షం/గూడూరు:** నివారణ లేని రోగాన్ని ఎవరు కొని తెచ్చుకోవద్దని గూడూరు జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల జీవశాస్త్ర బోధకురాలు సునిత అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎనిమిది, తోమ్మిది పది చదువుతున్న విద్యార్థులు ఎయిడ్స్ వ్యాది పట్ల అవగాహన ప్రత్యేకమైన తరగతి ఉర్పాటు చేయడం జరిగింది.ఈసందర్బంగా అమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి కలిగించే కారుకాలు రక్షించే మార్గాలు నివారణ పద్దతులు వాటి పట్ల అప్రమత్తత ఉండుట కొరుకు అవలంబించాల్సిన విధానాలు తెలియజేశారు.ప్రస్తుత సమాజంలో వ్యాధిగ్రస్తులు జీవనస్థితి గతులు బాల బాలికలు అవలంబించుటకు వావలసిన కౌశలు మొదలుగు వివరనాత్మకమైన విషయాలను తెలియజేశారు. ప్రధానోపాధాయుడు సదాశివ ఉపాధ్యాయులు శ్రీధర్ వారిశంకర్ శరత్‌బాబు శ్రీనువాస్ రాజు వెంకటేశ్వర్లు అగలక్ష్మీ సులోచన సంధ్యారాణి పాల్గోన్నారు.

# స్థానిక రిజర్వేషన్లలో అసలైన బిసిలకు అన్యాయం

## బీసీ సంఘాల నాయకులు డిమాండ్



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో రెడ్డి కులస్తులకున్న తప్పుడు గాండ్ల కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లను రద్దు చేయాలని జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య బీసీ సంఘాల నాయకులు సముద్రాల తిరుపతి, జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్, కాళేశ్వరం గ్రామం అధ్యక్షులు అడప సమ్మయ్య, నాగుల సంతోష్ లు డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో సోమవారం బీసీ జేఏసీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాల్లో అసలైన బీసీలకు టికెట్లు ఇచ్చి రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలని పిలుపునిచ్చారు. కాటారం సబ్ డివిజన్ లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి గాండ్ల కులానికి బీసీలకు చెందిన గాండ్ల కులం పేరుమీద తప్పుడు బీసీ కుల ధృవీకరణ పత్రాలు పొంది, పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని వీటిని వెంటనే రద్దు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. బీసీ పేరు మీద రెండు కులస్తులు తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొందినట్లు జిల్లా కలెక్టర్ కు తహశీల్దార్ నివేదిక పంపించినా అట్టి తప్పుడు సర్టిఫికెట్లు రద్దు చేయడంలో ఆలస్యం ఏమిటో అర్థం కావడం లేదని, రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు రద్దు చేయడం లేదా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 42 రిజర్వేషన్ కల్పిస్తామని డిక్లరేషన్ లో ప్రకటించినప్పటికీ 42 శాతం కాదుగా, ఉన్న 23 శాతం కూడా తీసేసి వాటిని 17 శాతానికి తగ్గించి తీసుకువచ్చారని అన్నారు. వీటిలో కూడా కొంతమంది రెడ్డి కుల వర్గానికి చెందిన వారు దొంగ బీసీ సర్టిఫికెట్లు పుట్టించుకొని బీసీలుగా చెలామణి అవుతూ అసలైన బీసీ సామాజికవర్గాన్ని అణగదొక్కి తీరని అన్యాయానికి పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం సర్పంచ్ స్థానం బీసీ రిజర్వేషన్ కు కేటాయించగా స్థానిక రెడ్డి కులానికి చెందిన బిఆర్ఎస్ నాయకులైన మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ తో పాటు ఆమె భర్త ఇరువురి పేర్ల మీద బీసీ గాండ్ల తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని పొంది కాళేశ్వరం బీసీ రిజర్వేషన్ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రచారం చేస్తున్నారని, గతంలో వివిధ రాజకీయ పదవులలో అక్రమార్జనకు పాల్పడి సంపాదించిన సొమ్మును ఓటర్లకు అధిక డబ్బులు ఆశ చూపించి సర్పంచ్ పదవి లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును ఉద్దేశించి బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ..ఈ ప్రాంత గౌరవ మంత్రి వర్యులు తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా చెప్పుకునే గౌరవ శ్రీధర్ బాబు మీరు ఇచ్చిన డిక్లరేషన్ పక్కనపెట్టి బీసీలకు మీ పార్టీ పరంగా 42 కల్పిస్తామని చెప్పినప్పటికీ, ఇలా రెడ్డి కులానికి చెందిన వారు అక్రమంగా బీసీ సర్టిఫికెట్లు తీసుకొని, బీసీలను రాజకీయంగా ఎదుగకుండా అణగదొక్కుతున్నారని ఇదేనా మీ ప్రభుత్వం తీరు బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ అంటూ ప్రశ్నించారు.మీరు ప్రభుత్వపరంగా గాని, కాంగ్రెస్ పార్టీ పరంగా గాని బీసీ రిజర్వేషన్ అమలు చేయకుండా, వచ్చినాటిని కూడా రెడ్డి కులానికి చెందిన నాయకులు దోచుకుంటుంటే మీ దృష్టికి తీసుకువచ్చిన కూడా, మీరు మిన్నకుండి చూస్తూ ఊరుకోవడం ఏమిటి..? ఇలా బీసీలకు అన్యాయం జరుగుతుంటే మీరేమి చేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్,ఆర్డిఓ, తహశీల్దార్లకు రెడ్డి కులం పొందిన తప్పుడు బీసీ సర్టిఫికెట్లపై ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంపై మీ వైఖరి వెల్లడించాలని మంత్రి శ్రీధర్ బాబును డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ జానీ,గౌరవ సలహాదారు మెంగాని అశోక్,ఉప ప్రధాన కార్యదర్శి దూది శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్,గోర దేవయ్య,కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, కార్యవర్గ సభ్యులు సల్పాల శంకరయ్య, మొగిలి, శనిగరం శంకరయ్య,జక్కం మొగిలి,పసునూటి శ్రీనివాస్,గోర శ్రీకాంత్, బొల్లం కిషన్,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం బిసి జెఎసి సంఘం అధ్యక్షుడిగా అడప సమ్మయ్య



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బీసీ కుల జేఏసీ అధ్యక్షులుగా అడప సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాళేశ్వరం లోని ప్రధాన కూడలిలో సోమవారం జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి,జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులుగా షేక్ జానీ,గౌరవ సలహాదారు మెంగాని అశోక్, ఉప ప్రధాన కార్యదర్శి దూది శ్రీనివాస్,ఉప అధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, ప్రచార కార్యదర్శి కీర్తి శంకర్,సోషల్ మీడియా బాధ్యులుగా నాగుల సంతోష్,కార్యవర్గ సభ్యులుగా సల్పాల శంకరయ్య, మొగిలి, నిట్టూరి సంతోష్, శనిగరం శంకరయ్య, జక్కం మొగిలి, పసునూటి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నాయకులను శాలువాలతో సత్కరించి సన్మానించారు. పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన తిడుగు ఉన్నత పాఠశాల ఇన్‌స్పైర్ ప్రాజెక్ట్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** గైడ్ టీచర్ డి శ్రవణ్‌కుమార్, విద్యార్థి ఎన్ చరణ్ జిల్లాస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎంపికైన ప్రాజెక్టును మరింత తీర్చిదిద్ది జాతీయాస్థాయికి ఎంపికయ్యేలా తర్ఫీదు ఇవ్వాలని అదనపు కలెక్టర్, డీఈవో పింకేష్‌కుమార్, హెచ్‌ఎం డి సదానందం విద్యార్థిని, గైడ్ టీచర్‌ని అభినందించడం జరిగింది. మండలం నుండి తిడుగు పాఠశాల రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ బొల్లం సంధ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సోమయ్య, ఉపాధ్యాయులు నవీన్‌రెడ్డి, నీరజ, సుధీర్, నరేందర్, మనోర స్వామి, గైడ్ టీచర్‌ను, విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగులకు అవకాశం కల్పిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. అనంతరం వివిధ విభాగాలలో దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, దివ్యాంగులలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలకు వేదిక కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లే శ్వరి, జిల్లా క్రీడా శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

## గుడాడ్ పల్లి సర్పంచ్‌గా నామినేషన్ వేసిన ఉడుత భాగ్యలక్ష్మి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మందకోడిగా కొనసాగుతుంది. రెండో విడతలో భాగంగా మొదటి రోజు భూపా లపల్లి 03, చిట్యాల19, 04, పలిమల 04 మండలాల్లో కేవలం 30 నామినేషన్లు మాత్రమే నామినేషన్లు దాఖలు అయ్యాయి. రెండవ రోజు సోమవారం నామినేషన్ లు కొనసాగుతున్నాయి. భూపాలపల్లి మండలంలో నాలుగు క్లస్టర్ల ద్వారా సర్పంచులు35,40 వార్డ్ సభ్యులకు నామినేషన్ దాఖలు చేశారు. అన్ని గ్రామాలకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. గుడాడ్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉడుత భాగ్యలక్ష్మి ఐలయ్య తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇదిలా ఉంటే రేపు నామినేషన్లకు చివరి రోజు కావడంతో అందరూ ఒకేసారి వచ్చి నామినేషన్లు వేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎసిపి



**ప్రజాపక్షం / వేలేరు :** మండలంలోని నాలుగు క్లస్టర్ గ్రామాలలో గ్రామపంచాయితీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు 32 మంది సర్పంచ్ అభ్యర్థులు 59 వార్డు సభ్యులు నామినేషన్‌లు దాఖలు చేయడం జరిగిందని అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అధికారి లక్ష్మీ ప్రసన్న ఒకప్రకటనలో తెలిపారు.మండలంలో జరుగుతున్న గ్రామపంచాయితీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను సోమవారం కాజిపేట ఎసిపి పింగిళి ప్రశాంత్‌రెడ్డి ఎస్సై ఎ సురేష్ ఆద్వర్వంలో పరిశీలించగా ధర్మసాగర్ సిఐ శ్రీధర్ వేలేరు మండలకేంద్రంలోని క్లస్టర్ గ్రామపంచాయితీ కార్యలయం సమీపంలో మాట్లాడారు,గ్రామపంచాయితీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలంలో ఎవ్వరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యాలకు సంబంధిచిన పోస్టులు వివిధ సామాజిక మాధ్యమాలలో గానీ వాట్స్ అప్ గ్రూపులలో గానీ పోస్టు చేసిన వారిపై,గ్రూప్ అడ్మిన్‌పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.కాజిపేట ఎసిపి ప్రశాంత్‌రెడ్డి,ధర్మసాగర్ సిఐ శ్రీధర్,ఎస్సై ఎ సురేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన పిఎసిఎస్ చైర్మన్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి మున్సిపాలిటీ కమీషనర్ గా ఉదయ్ కుమార్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జంగేడు పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ కమిషనర్ ను కలిసి పుష్పగుచ్చాము అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి 13 వార్డ్ మాజీ కౌన్సిలర్ మంగళపల్లి తిరుపతి, ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు నలిగేటి సతీష్, మైనారిటీ సెల్ అధ్యక్షులు కరీం, సీనియర్ నాయకులు బట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల నివారణకు చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడుసురేష్

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలంలో అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాపుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లపెల్లి సోమవారం ప్రకటనలో సురేష్ డిమాండ్ చేసారు.ఎన్నికల సందడి మొదలైన క్రమంలో బెల్ట్ షాపుల ముందు బారులు తీరుతున్నారని దీంతో యువత చెడు వ్యసనాలకు అలవాటయ్యో అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరగాలంటే అక్రమ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బెట్ట షాపులను నియంత్రించి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# మల్లూరు నృసింహున్ని దర్శించుకున్న ఐటిడిఎ పిఒ



**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణలో రెండవ యాదాద్రిగా పిలుచుకునే మల్లూరు శ్రీ హేమాచల గుట్టల్లో స్వయంబుగా వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనృసింహస్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో దైత తల్లి చింతామణి జలపాతం దేవస్థానంలో సోమవారం రోజున ఏటూర్ నాగారం ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా శ్రీలక్ష్మి నర్సింహ స్వామిని దర్శించుకున్నారు ముందుగా వా రికి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ స్వాగతం పలికి అనంతరం చిత్ర మీశ్రా వారి పేరు మీద స్వామివారికి అర్చన చేసి స్వామివారి విశిష్టత చింతామణి జలపాతం మహిమలు గుడి పురాణం వివరించి ఆశీర్వచనం చేసితీర్థప్రసాదాలు శేష వస్త్రలుపిఓచిత్ర మీశ్రా కు అందజేశారు.

## నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాల తనిఖీ



ప్రజాపక్షం/పాపన్నపేట:మండల కేంద్రమైన పాపన్నపేటలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలు సోమవారం పలు చోట్ల తనిఖీలు నిర్వహించాయి. ప్రయాణ ప్రాంగణ ప్రాంతం, ప్రధాన చౌరస్తా, దుకాణాల్లో సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను గుర్తించేందుకు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కానిస్టేబుళ్లు, తదితరులున్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన భాను ప్రకాశ్ రెడ్డి

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామానికి చెందిన భాను ప్రకాష్ రెడ్డి సోమవారం గ్రామస్తులు భారీ సంఖ్యలో నామినేషన్ కేంద్రం వద్దకు వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నమ్మకం ఉంచి తన వెంట నామినేషన్ కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో గ్రామాన్ని అభివృద్ధికి తీసుకు పోతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాతూరి బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పెద్దమ్మ ఆలయంలో మహాగణపతి హోమం

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రం లోని పెద్దమ్మ ఆలయ ఆవరణలో సోమవారం మహాగణపతి హోమం గ్రామ మహిళలకుకుంకుమార్చన కార్యక్రమాన్ని గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్ర ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. అనంతరం కన్నె స్వామి తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహా చండీ హోమ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురు స్వామి బ్రహ్మశ్రీ బాలు, కృష్ణమూర్తి స్వాములు హాజరై మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది అయ్యప్ప స్వాములు హాజరై అయ్యప్ప స్వామి భజన సంకీర్తనల మధ్య పడిపూజ మహోత్సవాన్ని వైభవ పీతకంగా నిర్వహించారు. గ్రామంలో అయ్యప్ప స్వామి మాలాధారణతో కొత్త శోభ సంతరించుకుందని రానున్న రోజుల్లో నిజాంపేటలో అయ్యప్ప ఆలయానికి కంకణ బద్ధులమవుతామని తెలిపారు. ఈ పడిపూజ కార్యక్రమానికి గ్రామ మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన భిక్ష ఏర్పాటుచేసి అన్నదాన ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బజార్ రంజిత్ గౌడ్,బాలకృష్ణ,యాదగౌడ్, నవీన్ రెడ్డి, నాయిని వెంకటేశం, రామచంద్రం, జితేందర్ గౌడ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల రద్దుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడుల రద్దు కోసం రైతు ఉద్యమ స్ఫూర్తితో యావత్ కార్మిక లోకం పోరాడాల్సిన ఆసన్నమైందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. హనుమకొండ నగరంలోని పిఆర్ రెడ్డి భవనం వడ్డేపల్లిలో సోమవారం సిఐటియు జిల్లా రెండవ మహాసభ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలడుగు భా స్కర్ ప్రసంగించారు. బిజెపిమోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మరింత ఉధృతంగా పోరాటాలు చేయాలన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం యూనియన్లు పెట్టుకుని పోరాడే హక్కును తొలగించేందుకు ప్రయత్నిస్తూ యజమానులకు అవకాశం కల్పిస్తూ నాలుగు లేజర్ కోడ్లను తీసుకొచ్చిందని విమర్శించారు. ఇది కార్మికుల శ్రమను దోచుకోవడమే అన్నారు. సింగరేణి, ఎల్‌సీ, గనులు,బిఎస్ఎన్ఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక విధానాలనే అనుసరిస్తోందని విమర్శించారు. మహాసభలో భవిష్యత్ ఉద్యమాలకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.మోదీ ప్రజ్యావతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు... పని గంటల హక్కును మోదీతీసుకువచ్చిన లేబర్ కోడుల వలన 12 గంటలకు పెరిగిందని కనీస వేతనాలు అడిగే హక్కును కోల్పోతున్నారని రాత్రి వేళల్లో మహిళలతో పని చేయించే విధంగా చట్టాలలో మార్పు తీసుకోవచ్చారని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మహాసభల్లో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు జే వెంకటేష్ కాసు మాధవి కూరపాటి రమేష్ సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య కార్యదర్శి రాగుల రమేష్ ఆఫీస్ బేరర్స్ జి ప్రభాకర్ రెడ్డి మెట్టు రవి, పుల్లా అశోక్, సంఘాల మొగిలి, బొల్లారం సంపత్, కే ఐలయ్య, రజిత, బి మహేష్ లతోపాటు ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు..




# స్థానిక సంస్థల్లో బిసిలు సత్తా చాటాలి

### తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి తడిగొప్పుల మల్లేష్

ప్రజాపక్షం/ నర్సంపేట :స్థానిక సంస్థల్లో బిసిలు సత్తా చాటాలని తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి తడిగొప్పుల మల్లేష్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బిసిలకు కొన్నిసార్లు అవకాశాలు కల్పిస్తూ చాలా సార్లు మాటలు దాటవేస్తూ కొన్నిసార్లు మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నటువంటి రాజకీయ పార్టీలన్నిటికి కూడా చెంపపెట్టు లాగా ఉండాలని, అంటే ఇప్పుడు జరగబోతున్న స్థానిక సంస్థల్లో భాగంగా సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి అన్ని గ్రామాల్లో బిసిలు పోటీ చేసిన దగ్గర కచ్చితంగా బిసిలంతా కూడా ఐక్యమత్యంగా, కలిసికట్టుగా రాజకీయాలకు అతీతంగా బిసి నాయకులను గెలిపించుకొని, బిసిలలో ఐక్యత ఉందని. మేము నిలబడితే ఎలాంటి రాజకీయ పార్టీలైన దిగి రావాల్సిందే అని నిరూపించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. ఒకవేళ ఇప్పుడు గనుక బిసిలు పట్టు కోల్పోతే భవిష్యత్తులో బిసిలకు న్యాయం జరుగుతుందని నమ్మే అవకాశం లేదు కావున నర్సంపేట నియోజకవర్గంతో పాటు ఈ రాష్ట్రంలో ఎక్కడ బిసిలు పోటీలో ఉన్నా కూడా అక్కడున్నటువంటి బిసి నాయకులందరూ కుల, మత వర్గ, వర్ణ భేదాలు లేకుండా మంచి నాయకులను ఎన్నుకొని భవిష్యత్తు రాజకీయాలకు శంఖారావం పూరించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. దయచేసి ఈ ఎన్నికల్లో బిసిలు ఉనికిని చాటకపోతే భవిష్యత్తులో బిసిలకు రాజకీయ అవకాశాలు సన్నగిల్లడం తో పాటు అంధకారం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కాబట్టి బిసి మేధావులారా, జ్ఞానవంతుల్లారా, విద్యార్థులారా, యువజన నాయకుల్లారా మీ మీ ప్రాంతాల్లో పార్టీలకతీతంగా బిసి నాయకుల పక్షాన నిలబడి వారిని గెలిపించాలన్నారు.

## తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న పోలీస్ కిష్టయ్య



ప్రజాపక్షం/గజ్వేల్:తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుడైన పోలీసు కృష్ణయ్యను తెలంగాణ ప్రజలు ఎన్నడూ మర్చిపోరని గజ్వేల్ మాజీ తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ముదిరాజ్ సంఘ బాధ్యులు గుంటకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజ్వేల్ లో పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించగా, ఆయన పాల్గొని మాట్లాడారు. ఇక్కడి ప్రజల బలమైన ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆదేశాల మేరకు, తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన పోలీసు కిష్టన్న విగ్రహాన్ని నెలకొల్పాలని, కామారెడ్డి జిల్లాకు ఆయన పేరు పెట్టాలని పలువురు నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సర్దార్ ఖాన్, మజీద్ కమిటీ చైర్మన్ మతిన్, నేతలు నక్క రాములు గౌడ్, స మీర్ , గాడిపల్లి శ్రీనివాస్, శివులు జంగం రమేష్ గౌడ్, పిట్ల ఆంజనేయులు, కొట్టాల శ్రీనివాస్, చింత శ్రీనివాస్, గుంటుకు బిక్షపతి, గుంటుకు మల్లేశం , గుంటుకు పెద్దరాజు, గుంటుకు సామి, గుంటుకు రమేష్, కేశమైన బాస్కర్, చిక్కుడు రాజు, కాళ్ళ బాను, ఉప్పరియాదగిరి, పల్లిపహాడ్ కనకయ్య, పిట్ల సతీష్, గుందడి విజయ్, కండ్లకోయ శ్రీను, తలారి పాపయ్య, రొట్టెల శ్రీనివాస్, కదుల్ల దేవేందర్, కదుల్ల యెల్లెశం, శ్రీరామ్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమే బిజెపి ధ్యేయం



ప్రజాపక్షం/పరకాల : గ్రామ స్వరాజ్యమే బిజెపి ద్యేయం అని బిజెపిరాష్ట్ర నాయకులు, పరకాల ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం 2వ విడత సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగాభారతీయ జనతా పార్టీ తరపున పరకాల నియోజకవర్గంలోని పరకాల రూరల్ మండలం నాగారం గ్రామానికి చెందిన మాచ బోయిన రవళి క్రాంతి కుమార్, పైడిపల్లి గ్రామానికి చెందిన పసుల బిక్షపతి, మల్లక్కపేట గ్రామానికి చెందిన తిక్క స్వరూప, కమలాకర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ దాఖలు చేసిన సర్పంచ్,వార్డ్ మెంబర్ల అభ్యర్థులకు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మనో ధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులను అభినందిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యమని, గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త పనిచేయాలని సూచించారు.గ్రామ స్వరాజ్యమే బిజెపి ధ్యేయం, గ్రామాల అభివృద్ధి మా లక్ష్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కట్టగాని శ్రీకాంత్, ధూమాల నగేష్, సంగెం శ్రీనివాస్, రాస మల్ల నవీన్, అల్లం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనతోనే ప్రజా సంక్షేమం

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ప్రజాపక్షం/పరకాల : మాజీసిఎం కెసిఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజలు నేడు మంచి రోజులు చూశారని, ఇలాంటి పాలన మరల రావాలంటే బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ అకినపెల్లి లింగయ్య,నాయకులు కోడెపాక బాబులు, చెన్న గణేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరిస్తోందని, దోపిడీ, స్కాంలకే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యతనిస్తున్నదని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో పోటీచేస్తున్న అభ్యర్థులందరిని భారీ మెజారిటీలతో గెలిపించి కెసిఆర్‌కు, అలాగే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ మాయమాటలకు మరోసారి మోసపోవద్దని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పిఆర్‌ఒగా ఆదిరెడ్డి నియామకం

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పౌర సంబంధాల అధికారిగా (పి ఆర్ ఓ) జర్నలిజం విభాగానికి చెందిన అధ్యాపకుడు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి నీ తిరిగి నియమిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి సోమవారం తన ఛాంబర్‌లో అధికారిక ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ “డా. ఆదిరెడ్డి 2002 నుండి రెండు దఫాలుగా 23 సంవత్సరాలు పౌర సంబంధాల అధికారిగా కళాశాల ప్రతిష్టను విశ్వవిద్యాలయ పరిధిలోనూ, సామాజిక వర్గాల్లోనూ సమర్థంగా విస్తరించారు. విద్యా రంగ పురోగతిని, విద్యార్థుల సాధనలను, విభాగాల కార్యాచరణను ప్రజలకు చేరవేయడంలో ఆయన పాత్ర అపారము. కళాశాల అభివృద్ధి దిశలో ఆయన అనుభవం ఎంతో మేలు చేస్తుందన్న నమ్మకంతో మరోసారి పిఆర్‌ఓ బాధ్యతలు అప్పగిస్తున్నాము” అని పేర్కొన్నారు. ఉత్తర్వులు అందుకున్న అనంతరం డాక్టర్ ఆదిరెడ్డిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెహమాన్, డాక్టర్ జితేందర్, హరికుమార్, అధ్యాపకులు తదితరులు అభినందించారు. డాక్టర్ ఆదిరెడ్డి మాట్లాడుతూ “కళాశాల విద్యా–సాంస్కృతిక పురోగతిని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పిఆర్‌ఓగా బాధ్యతాయుతంగా పని చేస్తాను. అకాడమిక్, పరిశోధనా, విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాలను సమాజానికి చేరవేయడంలో పారదర్శకతను కొనసాగిస్తాను” అన్నారు. డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి పిఆర్‌ఓగా తిరిగి నియమించబడటం పట్ల కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థి వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# పది రోజులుగా విధులకు ఎపిఒ డుమ్మా

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎపిఒ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రజలకు నిత్యం ఎల్లవేళల అందుబాటులో ఉండవలసిన అధికారి ఇష్టానుసారంగా విధులకు గైరాజరవుతున్న వైనం వివరాల్లోకి వెళ్తే. అల్లాదుర్గం మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ గత పది రోజులుగా అధికారుల అనుమతులు లేకుండా విధులకు గైరాజరవుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల తమ పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తే ఎప్పుడూ అందుబాటులో ఉండడం లేదని పలు గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో భాగంగా అందరూ అధికారులు ప్రభుత్వ కార్యాలయాలలో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశిస్తున్న, ఉపాధి హామీ కార్యాలయంలో పనిచేస్తున్న ఎపిఒ సుధాకర్ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, అలాగే ఎన్నికలు ఉన్న పది రోజులుగా విధులకు గైరాజరవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్ల విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పది రోజులుగా విధులు హాజరు కాకున్న, ఎలాంటి లీవ్ లెటర్, పెట్టకుండా విధులకు రాకున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి ఏపీవో పై చర్యలు తీసుకొని సక్రమంగా విధులు హాజరయ్యాల చూడాలని పలువురు కోరుతున్నారు.

**ఎంపిడిఒ వివరణ**

ఈ విషయంపై ఎంపిడిఒవేద ప్రకాష్ రెడ్డి వివరణ కోరగా తననుండి ఎపిఒ ఎలాంటి పర్మిషన్ తీసుకోలేదని, సెలవు పత్రం కూడా కార్యాలయంలో ఇవ్వలేదని, దీనిపై మేము జారీ చేస్తానని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఉత్సాహంతో పనిచేయాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉత్సాహంతో పనిచేయాలని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పాంబండ గ్రామంలో సోమవారం బీఆర్ఎస్, పలు పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆవుల రాజిరెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో అక్కమొల్ల మల్లేశ్‌యాదవ్, తూప్రాన్ రమేశ్, తలారి చంద్రశేఖర్, మన్నె రాములు, తాటికొండ నవీన్‌గౌడ్, గుమ్మల భాస్కర్, సుంక మహేశ్, నింగ రాజు, కుమ్మరి రమేశ్, నిజ్జన భూపాల్, గుండ్ల దశరథ్, నిజన శేఖర్, నింగ బాలరాజు, నింగ కృష్ణ, తూప్రాన్ అనీల్, గుముల కరుణాకర్ తదితరులు ఉన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉత్సాహంతో పనిచేయాలని పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాంబండ కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు అక్కముల మైసయ్యయాదవ్, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి, వైస్‌ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మన్నె లక్ష్మ ణ్, జావీద్, దుబ్బ నాగరాజు, మానుక శేఖర్, సుంక వెంకటేశ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే చేరికలు




**ప్రజాపక్షం/ములుగు:** దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసే యువత పెద్దయెత్తున బిజెపి పార్టీలో చేరుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. బిజెపి పార్టీ కార్యాలయంలో అబ్బాపూర్ గ్రామానికి చెందిన యువకులు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వారికి బిజెపి అధ్యక్షులు సిరికొండ బలరాం కాషాయ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి పార్టీకి యువతే ప్రధాన బలమని కాబట్టి యువత అంతా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తూ అడుగులు వేస్తున్నారని కాబట్టి నరేంద్రమోడీని ఆదర్శంగా తీసుకొని యువత అంతా బిజెపిని ఆదరించాలని, అదేవిధంగా గ్రామ గ్రామాన నిలబడిన బిజెపి సర్పంచ్ అభ్యర్థులను, వార్డు సభ్యులను గెలిపించుకోవాలని కోరారు. గ్రామాలకు వస్తున్నటువంటి నిధులు అన్ని కూడా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ ఇస్తున్నదని కాబట్టి బిజెపిని గెలిపించుకుంటే పారదర్శకమైనటువంటి పాలన కొనసాగుతుందని కోరారు. కాబట్టి బిజెపి బలపరిచినటువంటి అభ్యర్థులను ప్రతి ఒక్కరూ గెలిపించుకోవాలని కోరారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో తప్పట్ల భాస్కర్, గువ్వ రాజు, మొలుగూరి సురేష్, తప్పట్ల రంజిత్, తప్పట్ల రమేష్, తప్పట్ల శంకర్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్‌రావు, అల్లె శోభన్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్, కార్యాలయ కార్యదర్శి సూర్యదేవర విశ్వనాథ్, గాదం కుమార్, యాదసంపత్, బొజ్జ సిద్దార్థ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** తలలో జరిగిన ఉన్న బిదానికి సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కలిసి పార్టీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని నర్సాపూర్ బిఎమ్మెల్యే సుల్తా లక్ష్మారెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రమైన వ్యక్తి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్హాల్లో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నాయకుల నిర్దేశించి మాట్లాడారు. పార్టీ నుండి ఒకరే వ్యక్తి పోటీలో నిలిచి స్నేహపూర్వక వాతావరణం లో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి గతంలో గతంలో కెసిఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పథకాలు అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ గత రెండేళ్ల కాలం నుండి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను మాట ఇచ్చి తప్పిన వాటిని వివరిస్తూ అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలన్నారు. విజయకుమార్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక అభివృద్ధి పనులను తీసుకురాకపోవడమే కాకుండా ఎమ్మెల్యే కోటాల వచ్చిన పనులు కూడా వారు కొబ్బరికాయలు కొడుతూ తామే పనులను మంజూరు చేయించామని గోపాల్ చెప్పుకుంటున్నారని అన్నారు. వారు అభివృద్ధి పనులు చేయాలంటే ముందుగా పనులకు నోచుకోని వెల్దుర్తి మెదక్ రోడ్డును మంజూరు చేయించాలని అలాగే ప్రత్యేక అభివృద్ధి పథకాలను సాధించి తాము సాధించినట్లు చెప్పుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రావణ్ కుమార్, కమ్మరి మండలం లోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## సంతోష్ కుమార్ ఎఫ్ఎఫ్ఒ



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చెరువుల్లో చేపలు పిల్లను వదులుతున్నామన్నారు. ఇందులో భాగంగా సోమరినాడు మండల కేంద్రమైన వెల్దుర్తి లోని కుడి చెరువు. దేవత ల చెరువుల్లో ఉచితంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని జిల్లా మత్స్య శాఖ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. దీంతో వచ్చే శాక సకార సంఘాల్లో ఉన్న మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉచితంగా విడుదల చేసిన చేపలతో అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఇందులో భాగంగా దేవతల చెరువులో మూడు లక్షల 70 వేల ఐదువందల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. అలాగే కుడి చెరువులో మూడు లక్షల 70 వేల చేప పిల్లలను వదలడం జరిగిందని ఆయన తెలిపారు. చేప పిల్లల రకాలు బొచ్చ, మృగాల, రాహు, చేప పిల్లను ఉచితంగా వివిధ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఎఫ్ఓ, శేఖర్ ఫీల్డ్ మెన్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు బాలరాజ్. కార్యదర్శి అశోక్, కోశాధికారి శ్రీనివాస్, డైరెక్టర్ మల్లేష్, మధు లతోపాటు సురేష్, రాజు, కృష్ణ, అశోక్, ఆంజనేయులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రతీ ఉద్యోగికి పదవి విరమ ణ తప్పనిసరి అని పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. డిసిసిబిబ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కృష్ణాకర్ ఉద్యో గ పదవి విరమణ అభినందన సమావేశం సోమవారం శివ్వంపేట పిఎసిఎస్ బ్యాంకులో ఘనంగా జరిగింది. పదవీవిరమణ పొందుతున్న డిసిసిబిఅసిస్టెంట్ మేనేజ ర్ కృష్ణాకర్‌ను ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాలతు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగమంటేనే పదవివిరమణ తప్పనిసరి అని, తన సర్వీస్‌లో ఉన్నప్పుడు ప్రజలకు చే సిన సేవలే ఎల్లప్పుడు అందరికి గుర్తిండిపోతాయని ఆ యన అన్నారు. తన శేష జీవితాన్ని కృష్ణాకర్ ఆయురారోగ్యాలతో తన కుటుంబంత సంతోషంగా ఆనందంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ఆయన అ న్నారు. ఉద్యోగ పదవి విరమణ పొందిన కృష్ణాకర్ మా ట్లాడుతూ తన ఉద్యోగ పదవి సమయంలో ఎన్నో ఇ బ్బందులు ఎదురైనా గానీ డిసిసిబిఉన్నత అధికారులు, సిబ్బంది, బ్యాంకు ఖాతాదారులు ప్రజలు అందించిన స హకారంతోనే ఇన్నేండ్లుగా సేవలందించానని తనకు స హకారం అందించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అభినవ్, సిఇఒమధు, సిబ్బ ంది పాల్గొన్నారు.

# నామినేషన్ సెంటర్లు పరిశీలించిన సెంట్రల్ జోన్ డిసిపి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** మండలంలోని సీతంపేట, నాగారం గ్రామాల్లోని క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం సెంట్రల్ జోన్ డిసిపి పరిశీలించారు. సోమవారం నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్‌ను డిసిపిపరిశీలించారు. సీతంపేట, నాగారం గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను డిసిపిపరిశీలించి ఇప్పటి వరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయి.. ఆదివారం ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నోటీసు, ఎలక్ట్రోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెట్టారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎన్నికల నోటిఫికేషన్, ఎలక్టోరల్ రోల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపిమాట్లాడుతూ.. సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లకు విడి విడిగా ఫైళ్లను పెట్టాలన్నారు. ప్రతీ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర పెట్టిన ఎన్నికల నోటీసు, ఎలక్టోరల్ జాబితాను పెట్టారా లేదా అని ఎంపిడిఓ పర్యవేక్షించాలన్నారు. హెల్ప్ డెస్కుల ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు కావల్సిన సమాచారాన్ని తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి సిఐ చేరాలు, పోలీసులు సిబ్బంది, రిటర్నింగ్, అసిస్టెంటు రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ కిక్కిరిన ఎంపిడిఓ ప్రాంగణం



**ప్రజాపక్షం/రామాయంపేట:** సర్పంచు ఎన్నికల వేళ నామినేషన్ల ప్రక్రియ ప్రారంబంతో రెండో రోజు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ప్రజలతో కిక్కిరిసిపోయింది. మండలంలోని సర్పంచు, వార్డు సభ్యులుగా పోటీచేస్తున్న అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి పెద్ద ఎత్తున బారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్లు వేస్తున్నారు. సుతారిపల్లి గ్రామానికి చెందిన ఎలియా ఇటీవలే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రేస్‌లో చేరి సర్పంచుగా నామినేషన్ వేసేందుకు వందలాది మందితో తరలివచ్చారు. పార్టీ నాయకులు గజవాడ నాగరాజు, మహేందర్‌రెడ్డి, దేమె యాదగిరి, సుంకోజు దామోదర్‌తో పాటు కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలిసి బారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ వేశారు. జాన్సీలింగాపూర్‌లో తండ్రి కొడుకులు నామినేషన్లు వేయడం గమనార్హం.

# ఐదో వార్డ్ పై.. ఆర్‌డిఓకు ఫిర్యాదు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియలో సంబంధిత అధికారుల పొరపాటు వల్ల పంచాయతీ ఐదో వార్డ్‌లో అభ్యర్థి స్క్రూటీనీలో ఒకరే మిగలడంతో ఆ వార్డు నుండి పోటీ చేసిన అభ్యర్థులు దీనిపై ఆయా పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదో వార్డులో బిసి మహిళ, బదులు బిసి జనరల్ అని అధికారులు ఇచ్చిన తప్పుడు సమాచారం పై అవగాహన లోపంతో అధికారుల తప్పిదం వల్ల పలు పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేశారు. దీనిపై కనీస అవగాహన లేకుండా అభ్యర్థుల నామినేషన్లను సంబంధిత అధికారులు తీసుకోవడంతో దీనిపై సోమవారం వివిధ పార్టీ అభ్యర్థులు ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. ఆర్డీవోకు అప్పీలు చేసుకోవాలని సూచించడంతో వివిధ పార్టీ అభ్యర్థులు ఆర్డీవోకు న్యాయం చేయాలని కోరారు. ఈ నిర్లక్ష్యం వల్ల పోటీ చేసే అభ్యర్థులు నష్టపోవాల్సి వస్తుందని అధికారుల పనితీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరపాటు ఎలా జరిగిందో అధికారులు విచారణ చేసి తమకు ఈ వార్డు నుండి పోటీ చేసే అవకాశం కల్పించి న్యాయం చేయాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు.

## బిఆర్ఎస్, సిపిఎంల నుండి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టి అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు, కొత్తగా చేరిన నాయకులు చురుగ్గా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, నాయకులు మహేందర్‌రెడ్డి, కుమారస్వామి, రమేష్, మల్లేష్, ఐలయ్య, అశోక్, రాజశేఖర్, మల్లయ్య, భాస్కర్, ముత్తయ్య, రాజు, పన్నీరు రాజు, పవన్ పాల్గొన్నారు.

## అండన్ పాస్ నిర్మాణం కోసం రాస్తారోకో



**ప్రజాపక్షం/జనగామ :**జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు నుండి సిద్దిపేటను కలుపు నిర్మాణం చేస్తున్న బైపాస్ రోడ్డుపై ఎల్లంలకు వెళ్లె దారిలో అండర్‌పాస్ నిర్మాణం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వయించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ గతంలో 132 రోజులు రీలే నిరాహార దీక్షలు చేయడం జరగిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపిలు హామి ఇచ్చారని అయినా అండర్‌పాస్ ఏర్పాటు చేయడం లేదన్నారు. ఆర్‌డిఓ గోపిరాం దీక్ష వద్దకు వచ్చి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశాడన్నారు. వెంటనే అండర్‌పాస్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కాగా సిఐ సత్యనారాయణ రెడ్డి అక్కడకు చేరుకొని రాస్తారోకో చేస్తున్న వారి ఇలో మాట్లాడారు. ఎన్‌హెచ్ అధికారులతో మాట్లాడారు. రాస్తారోకో చేస్తున్న వారిని శాంతింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమటి సభ్యులు ఎండి అజారుద్దీన్, నాయకులు బూడిద ప్రశాంత్, ధరావత్ మహేందర్, పల్లెర్ల శంకర్, రాగల్ల అంజయ్య, ఆడ రమేష్, పాము బిక్షపతి, మంద నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న నామినేషన్లు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**సిద్దిపేట అర్బన్ మండలంలో రెండవ రోజు సర్పంచ్,వార్డు మెంబర్‌లకు భారీగా నామినేషన్‌లు దాఖలు చేశారు. సోమవారం ఏకాదశి మంచి రోజు కావడంతో అభ్యర్థులు తమ తమ నామినేషన్ పత్రాలను రిటర్నింట్ అధికారులకు అందజేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి క్లస్టర్‌లో రాత్రి 7గంటల 30నిమిషాల వరకు 52 నామినేషన్‌లు వచ్చాయని,క్యూ లైన్‌లో ఉన్నావారికి టోకెన్లు జారీ చేసినట్లు,ఇంకా 13 మంది నామినేషన్ పత్రాలను స్వీకరించాల్సి ఉన్నట్లు,స్వీకరణ పూర్తి కావడానికి రాత్రి 9గంటలు కావచ్చని సమాచారం. 2వ రోజు అభ్యర్థులు తమ మద్దతుదారులతో భారీ ర్యాలీలు నిర్వహించి నామినేషన్‌లను దాఖలు చేశారు. ఎన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లిహరిక కృష్ణమూర్తి,పోన్నాల గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా కెకెరావు,ఎర్ర శ్రావణ్,మందపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా పన్యాల అర్చన,కొమ్ము మమత రాజయ్య,పన్యాల అర్చనలు ర్యాలీగా వచ్చి నామినేషన్‌లు దాఖలు చేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని 12గ్రామాలకు గాను రెండవ రోజు సర్పంచ్‌కు 29,వార్డులకు 153 నామినేషన్‌లు దాఖలు చేశారు. బక్రిచెప్యాల సర్పంచ్ అభ్యర్థిత్వానికి ఒక్క నామినేషన్‌కు దాఖలు కాకపోవడం గమనార్హం.



## ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేస్తే చట్టరీత్యా చర్యలు

### సిద్దిపేట ట్రాఫిక్ ఎసిపి సుమన్‌కుమార్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో తోపుడు బండ్లు, చిరువ్యాపారులు పుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమాన్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ట్రాఫిక్ పోలీస్ అధికారులతో పుట్‌పాత్‌ల వ్యాపారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వారికి పలుమార్లు హెచ్చరించిన వారిలో మార్పు లేక పోవటంతో కఠిన చర్యలకు ఉపక్రమించారు. గత నెల రోజులుగా పలుమార్లు సూచనలు, హెచ్చరికలు చేసిన డిసెంబర్ 1 నుండి సిటీ పోలీస్ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు ఏసిపి సుమన్ కుమార్ హెచ్చరించారు. ఈక్రమంలో పుట్‌పాత్ వ్యాపారులకు పెద్ద ఎత్తున జరిమానాలు విధించారు. పాదచారాలు రాకపోకలకు అంతరాయం కలుగకుండ ప్రతి ఒక్కరు పుట్‌పాత్‌లు స్వేచ్ఛగా ఉంచాలన్నారు. పుట్‌పాత్‌లను కేవలం పాదచారులు నడవటానికి వినియోగించాలన్నారు.పట్టణంలోని తోపుడు బండ్ల విక్రేతలు. టిఫిన్ సెంటర్లు. పండ్ల విక్రేతలు. ఇతర చిన్న వ్యాపారులు పుట్‌పాత్‌లను ఆక్రమించకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పుట్‌పాత్‌లనుఆక్రమిస్తేచట్టరిత్యాచర్యలుతప్పవని హెచ్చరించారు.

## ఎన్నికల వేళ శాంతిభద్రలకు విఘూతం కల్గిస్తే చర్యలు

### ఎసిపి నరసింహులు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని గజ్వేల్ ఎసిపి నరసింహులు హెచ్చరించారు. సోమవారం జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ట్రబుల్ మాంగర్స్, సస్పెక్ట్స్‌లతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అక్రమాలు, వివాదాలు, ఘర్షణలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే నేర చరిత కలిగి ఉన్న వ్యక్తులను స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేయాలని ఎస్ఐని ఆదేశించారు. అలాగే గ్రామాలలో ఉద్రిక్తతలు తలేత్తకుండా పోలీసులు ప్రత్యేక చోరవ చూపాలని సూచించారు. అనంతరం సమస్యాత్మక గ్రామాలైన తిగుల్ , జగదేవ్‌పూర్ గ్రామాలలో ఎసిపి ఆధ్వర్యంలో పోలీసులు సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/కొండపాక:**గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలకు మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కొండపాక ఎంపీడీవో వేంకటేశ్వర్లు, కుకునూరుపల్లి ఎంపీడీవో రాంప్రసాద్‌లు తెలిపారు.కొండపాక మండల పరిధిలో మొత్తం 15 గ్రామపంచాయతీలు ఉండగా, నామినేషన్ల స్వీకరణ కోసం వాటిని 5 క్లస్టర్లుగా విభజించారు.కొండపాక, సిరిసనగండ్ల, మర్పడగ, దుద్దెడ, వెలికట్ట గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యలయలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.అలాగే కుకునూరుపల్లి మండల పరిధిలో 14 గ్రామపంచాయతీలు ఉండగా, నామినేషన్ల స్వీకరణ కోసం వాటిని నాలుగు క్లస్టర్లుగా విభజించారు.కుకునూరుపల్లి మెదిన్‌పూర్, మంగోల్, చిన్న కిష్టాపూర్ గ్రామాలలోని గ్రామా పంచాయతీ కార్యలయలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## చిటకోడూరు కాజ్‌వేను పరిశీలించిన అభిగౌడ్

**ప్రజాపక్షం/జనగామ:**జనగామ మండలంలోని చిటకోడూరు కాజ్‌వే ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోవగా తాత్కాలిక కాజ్‌వే నిర్మాణం జరుగుతుండడంతో సోమవారం భువనగిరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్‌టిఏ సభ్యులు అభిగౌడ్ పరిశీలించారు. సోమవారం స్థానిన నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అభిగౌడ్ మాట్లాడుతూ భువనగిరి ఎంపి ప్రజల కష్టాల్ని తన కష్టంగా భావించే నాయకుడన్నారు. సమస్య ఏదైనా సదుద్దేశ్యంతో సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఎంపి చామల కిరన్ కుమార్‌రెడ్డి కాజ్‌వేపై దృష్టి పెట్టి పని చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, యాసారపు కరుణాకర్, బాల్నె ఉమాపతిగౌడ్, సంగరి ప్రశాంత్ కమలాకర్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ వార్డు సభ్యురాలికి పద్మశాలీల ఘన సన్మానం

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండలంలోని ఉప్పులపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో 6వ వార్డు సభ్యురాలు గాజుల రజిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పద్మశాలీల ప్రత్యేక సమావేశంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా పక్షాన గాజుల రజితను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో బరిలో నిలబడిన సర్పంచులు, వార్డు మెంబర్లు అత్యధిక స్థానాల్లో గెలిచి పద్మశాలీల సత్తా చాటాలని, వార్డు సభ్యురాలు రజిత ఏకగ్రీవం మన కులానికి ఆదర్శం అని అన్నారు. ఒకే చోట ఇద్దరు నిలబడి ఎన్నికల్లో డబ్బులను వృధాగా ఖర్చు చేసి ఓటమి పాలు కాకుండా ఒక్కరే బరిలో నిలిచి కుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడునల్ల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, మండల అధ్యక్షులు బొప్ప శివ శంకర్, పట్టణ శాఖ అధ్యక్షులు బైరి దశరథంమిట్టపల్లి ప్రభాకర్, వెల్ది కుమార్, పులికంటి ప్రభాకర్, వావిలాల మురళి, బైరి సహదేవ్, పద్మశాలి కులస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆశావహులకు ఆశించిన మద్దతు లేదని ఆయా గ్రామాల సర్పంచుల అవేదన

### మున్సిపాలిటీ కావడంతో నాయకులకు నిరుత్సాహం

**ప్రజాపక్షం /గుమ్మడిదల:**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఎప్పుడు విడుదల చేస్తుందని ఎదురు చూసిన గ్రామాల్లో మొదటి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పటికి గతంలో 13 గ్రామ పంచాయతీలు ఉండడంతో ఎన్నికల సందడి భాగా కనిపించేది. 2025 ఎన్నికల సమయంలో 13 గ్రామ పంచాయతీలకు గాను ఐదు గ్రామ పంచాయతీలు మండల మున్సిపల్ కేంద్రంగా మారింది. ఈ ఐదు గ్రామ పంచాయతీలు పూర్తిగా పారిశ్రామిక వాడ ప్రాంతమే గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ ఎలక్షన్లో ముగింపు తరువాత ఓడిపోయిన అభ్యర్థులు ప్రజా సేవతో పాటు ప్రజలలో దూసుకుపోతూ వచ్చే ఎన్నికలలో పోటీ చేద్దామని సర్వం సిద్ధం చేసుకుని సర్పంచులకు గాను వార్డు సభ్యులకు పోటీ చేసి గెలవాలన్న ఆశతో ఉన్న నాయకులకు మున్సిపాలిటీ కావడంతో వారి ఆశలు నిరాశలుగా మారాయి. మున్సిపాలిటీలో కౌన్సిలర్ పోటీ చేద్దామన్న తమ స్థాయి వార్డు మెంబర్ వరకే కానీ కౌన్సిలర్ కు పోటీ చేయలేమని అది పెద్ద ఖర్చుతో కూడిన వ్యవహారం కాబట్టి పారిశ్రామిక ప్రాంతం అయినటువంటి ఈ ఐదు గ్రామాల నాయకులకు నిరుత్సాహం మిగిలింది. మున్సిఫల ఏర్పాటుతో వారు ఆశించిన ఫలితం అందక ఆశ నిరుత్సాహం కావడంతో మండల నాయకులు నిరుత్సాహంతో మిగతా ఎనిమిది గ్రామ పంచాయతీ ఎన్నికలకు మద్దతుగా ముందుక రావడం లేదు. ఏనిమిది గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామిషేషన్ జరిగినప్పటికి సర్పంచ్ పదవి పోటీ చేసే అభ్యర్థులకు కనీసం అధికార పార్టీ నుండి మద్దతు తెలపడానికి కూడా ముండల పార్టీ నాయకులు రావడంతో లేదంటే వారి నిరుత్సాహమే కారణమని తెలుస్తుంది. ప్రస్తుతం ఎనిమిది గ్రామ పంచాయతీలలో జరిగే ఎన్నికలలో పార్టీలకు సంబందించిన అభ్యర్థులు నామినేషన్ చేసినప్పటికి కనీసం వారికి మద్దతుగా అండగా కూడా నిలబడలేక పోతున్నారు. మరి ఈ లోపం ఎవరిది ప్రజలు రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీ వైపు మొగ్గు చూపిస్తున్నప్పటికి మండల నాయకులు మాత్రం అభ్యర్థులకు ఎందుకు మద్దతు ఇవ్వడంలేదని ఆయాగ్రామాల అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పార్టీ ఒక్కటే అయినప్పటికి పార్టీలో మాత్రం అటు కాటా వర్గం ఇటు వర్గం కావడంతో వారిలో విబేదాలతో గ్రామాల ప్రజలు అవతున్నారు. ఇది ఇలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలబడి వారి అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి రోజు ఆయా గ్రామాలలో తిరుగుతూ పార్టీ కార్యకర్తలచే మంతనాలు జరుపుతున్నారు.

